ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి






# నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 22. (ప్రజాజ్యోతి)

మాచారెడ్డి మండలంలో గజ్య నాయక్ తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ రావుల వినోద ప్రభాకర్, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లతో కలసి ఘనంగా అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎన్నికైన నూతన పాలకవర్గం కు గ్రామస్తులు పెద్ద ఎత్తున పూలదండలు వేసి, శాలువలు తో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో రోడ్ షో నిర్వహించి ప్రజలను కలిశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచి రావుల వినోద ప్రభాకర్, మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, పారదర్శకంగా పాలన ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని అని తెలిపారు. ఎన్నికల్లో తమపై విశ్వాసం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.




## కలెక్టరేట్‌లో బ్రెస్ట్ ఫీడింగ్

# క్యాబిన్ ప్రారంభం

## - కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 22. (ప్రజాజ్యోతి)

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళ సాధికారత కేంద్రం వారు తల్లులు పిల్లలకు పాలు ఇచ్చుటకై తయారు చేసిన బ్రెస్ట్ ఫీడింగ్ క్యాబిన్ ను కలెక్టరేట్ ఐ డి ఓ సిలో సోమవారం కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి క్యాబిన్ ను ప్రారంభించారు. ఇలాంటి క్యాబిలను ప్రతి బస్టాప్ లలో బ్రెస్ట్ ఫీడింగ్ క్యాబినస్ ఏర్పాటు చేయాలని, ఈ క్యాబిన్లు పిల్ల తల్లులకు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు .అలాగే చంటి బిడ్డ తల్లులకు రద్దీ ప్రాంతాలలో చాలా ఇబ్బందికరంగా ఉంటుందని ఇలాంటి బెస్ట్ ఫీడింగ్ క్యా బిన్స్ పెట్టడం వల్ల ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, అదనపు డిఆర్డి డి ఎ సూపర్వైజర్, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది సఖి కేంద్రం సిబ్బంది ఐ సి డి ఎస్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.




## అట్టహాసంగా పాలకవర్గాల

# ప్రమాణ స్వీకారాలు

గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామంటున్న యువ నాయకులు



నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అధికారికంగా గ్రామాలలోని గ్రామ ప్రత్యేకాధికారులచే సోమవారం ప్రమాణ స్వీకరణ పొందారు. గ్రామాభివృద్ధికి నిరంతరం పాటు పడతామని పంచాయతీ పాలకవర్గం సభ్యులు స్పష్టం చేశారు. -మిగతా 2లో..

# అట్టహాసంగా పాలకవర్గాల ప్రమాణ స్వీకారాలు





ప్రజా పాలననే ధ్యేయంగా పనిచేస్తామని గ్రామస్తులకు వారు హామీ ఇచ్చారు. ఎడపల్లిలో గ్రామపంచాయతీ సర్పంచ్ గా కందగట్ల రామచందర్, మంగళ్ పహాడ్ లో చేపూరి వీణ శ్రీనివాస్ గౌడ్, కుర్నపల్లిలో పరిగె సాయిలు, తానాకాలన్ లో గెంటే అలేఖ్య శ్రీనివాస్, జానకంపేటలో సుంచనకోట అనురాధ రాధా కిషన్ గౌడ్, నెహ్రూ నగర్ లో ముస్కాన్ బేగం, పోచారంలో నీరడి జ్యోతి రవి కుమార్, జైతాపూర్ లో రాజు గౌడ్, ఎంఎస్సీ ఫారంలో నోముల జయశ్రీ శ్రీనివాస్ గౌడ్, జమ్లం లో దొడ్డి శ్రీనివాస్, ధర్మారంలో సుండు కిషన్, వడ్డేపల్లిలో కొమ్మేటి సత్యం, బ్రాహ్మణపల్లి లో పురమళ్ళ హనుమంతు, ఏ ఆర్ పి క్యాంపులో వినోద్, అంబం ( వై) లో గోపరి స్రవంతి సుమన్ లు సర్పంచులుగా ప్రమాణ స్వీకరణ చేశారు. వీరితోపాటు ఉపసర్పంచు లు, వార్డు సభ్యులు సైతం ప్రమాణ స్వీకరణ చేసిన వారిలో ఉన్నారు. అనంతరం స్థానిక అధికారులు, గ్రామ పెద్దలు యువకులు, మహిళలు నూతన పాలకవర్గానికి ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడారు. గ్రామాభివృద్ధికి నిరంతరం పాటు పడతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్లు, పాలకవర్గం, అధికారులు అనధికారులు గ్రామ పెద్దలు, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

**గ్రామ అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తా.**
**సర్పంచ్ గెంటి అలేఖ్య శ్రీనివాస్.. ఉప సర్పంచ్ చింతల్ వారి రవి**

ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ గెంటే అలేఖ్య శ్రీనివాస్, ఉప సర్పంచ్ చింతల్ వారి రవి అన్నారు.సర్పంచ్, ఉప సర్పంచ్ లుగా ప్రమాణ స్వీకరణ చేసిన అనంతరం మాట్లాడారు. ప్రజలు తనపై నమ్మకంతో ఎన్నుకున్నందున వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐదేళ్ల పాలనలో గ్రామంలో వీధిలైట్లు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు, సిసి డ్రైనేజీలు, సిసి రోడ్లు, నిర్మాణ పనులు చేసేందుకు పాలకవర్గం సహకారంతో మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కార దిశగా పనిచేస్తామని స్పష్టం చేశారు. అనంతరం సర్పంచ్ గెంటి అలేఖ్య శ్రీనివాస్ ను అధికారులు, నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎడపల్లిలో..
ఎడపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా కందగట్ల రామచందర్, ఉప సర్పంచ్ గా మచ్చూరిగంగాధర్ వార్డ్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మండల భాజపా నాయకులు మల్లెపూల శ్రీనివాస్, చిట్యాల రాజేందర్, దెగ్లూర్ శంకర్, సుమన్, సుప్పాల భూషణం, బండ విట్టల్, సుంకర్ నరేష్, బండ అభిలాష్, బుడ్డ అబ్బయ్య, గంగా ప్రసాద్, అరుగుల నాగరాజ్, తదితరులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## గాంధారిలో అంగరంగ వైభవంగా గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవాలు



**గాంధారి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, తండాల్లో సోమవారం గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ప్రభుత్వం నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా "నేను సర్పంచిగా/ఉప సర్పంచిగా/వార్డు సభ్యునిగా భారత రాజ్యాంగానికి విధేయంగా పని చేస్తాను" అని వారు ప్రతిజ్ఞ చేశారు.ప్రమాణ స్వీకారోత్సవాల సందర్భంగా గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది. ప్రజలు ఉత్సాహంగా పాల్గొని నూతన పాలకవర్గాలకు శుభాకాంక్షలు తెలిపారు.గాంధారి మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచిగా గెలుపొందిన మమ్మాయి రేణుక%–%సంజీవ్ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మమ్మాయి రేణుక మాట్లాడుతూ, తనను గెలిపించిన గ్రామ ప్రజలందరికీ పాదాభివందనాలు చేస్తూ, రాబోయే ఐదేళ్ల పాటు గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## కొలువుదీరిన కొత్త పాలక వర్గం

**దోమకొండ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)**
దోమకొండ మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన దోమకొండ సర్పంచ్ ఐరేని నర్సయ్య వార్డ్ సభ్యులు పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు ఇలియాజ్ తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ మాజీ ప్రభుత్వ విప్ ఇరవత్ అనిల్ ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవం

**ఎల్లారెడ్డి, డిసెంబర్– 22(ప్రజా జ్యోతి)**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎల్లారెడ్డిలో సోమవారం గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నేడు ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించి కళాశాల ప్రిన్సిపాల్ డా.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గణితానికి ఆయన చేసిన సేవలను గౌరవించడానికి, మానవ అభివృద్ధిలో గణితం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాన కల్పించడం, యువతలో గణితం పట్ల ఆసక్తి, ప్రేరణ, సానుకూల దృక్పథాన్ని పెంపొందించడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం గణితంలో ఆయనకు అసాధారణమైన సహజ జ్ఞానం ఉండేదని. అప్పటికే పరిష్కారం కాని ఎన్నో గణిత సమస్యలకు ఆయన పరిష్కారాలు అందించారు. 'పై' జూ విలువను చాలా తక్కువ పదాలతో అత్యంత కచ్చితంగా లెక్కించడానికి ఉపయోగపడే అనంత శ్రేణులను ఆయన కనుగొన్నారు. 1918లో ప్రతిష్టత్మాకమైన లండన్ రాయల్ సొసైటీకి ఎన్నికయ్యారు, కేవలం 32 సంవత్సరాల చిన్న వయసులోనే మరణించినా, శ్రీనివాస రామానుజన్ స్వయం శిక్షణతో గణిత శాస్త్రంలో అద్భుతాలు సృష్టించిన ఒక మేధావి, ఆయన మేధస్సు, కృషి



తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల గణితశాస్త్ర అధ్యాపకులు డా. జి.సిద్దు రాజు, కామర్స్ విభాగం అధిపతి, కో ఆర్డినేటర్ శివ కుమార్, నాగనీక, సైన్స్ విభాగం అధిపతి డా.బుద్దె అరుణ్ కుమార్, సీనియర్ అధ్యాపకులు అమరేశం ప్రభాకర్ రావు, రాణి, అధ్యాపకులు డాక్టర్ గంగారెడ్డి, శశిధర్,రాజు, సురేష్ రెడ్డి, సంగీత, కీర్తి స్వప్న, కిరణ్ కుమార్, దశరథ్, మహమూద్, మోహిన్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధారి ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**గాంధారి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)**
గాంధారి ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వివిధ కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా విద్యార్థుల కోసం గణిత క్విజ్, వ్యాసరచన పోటీలు, గణిత రంగోలి వంటి కార్యక్రమాలను నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ, గణితం అభ్యసించడం వల్ల విద్యార్థుల్లో తార్కిక శక్తి, సృజనాత్మకత, విభిన్న ఆలోచనా విధానం పెరుగుతాయని తెలిపారు. గణితాన్ని నేర్చుకున్న విద్యార్థులు ఏ రంగంలోనైనా రాణించే సామర్థ్యం సాధిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల గణిత ఉపాధ్యాయులు చిరంజీవి, చక్రధర్, రాధాదేవి తదితర ఉపాధ్యాయ బృందం సభ్యులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







# రైతులకు పెద్దపీట

- ప్రమాణ స్వీకారం రోజే అభివృద్ధికి అంకురార్పణ
- రైతులతో మొదలుపెట్టిన అభివృద్ధి పనులు
- రెండు గ్రామాల సర్పంచుల కలయికతో రైతుల్లో హర్షం
- గ్రామాల పునర్నిర్మాణానికి బాటలు పడ్డట్లే

**భిక్కనూరు, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ సర్పంచ్ సాయి గౌడ్, ఉప సర్పంచ్ చైతన్య రెడ్డి మరియు కంచర్ల గ్రామ సర్పంచ్ గొల్ల అరుణ, ఉప సర్పంచ్ రమేష్ లా నూతన సర్పంచులు గా ప్రమాణ స్వీకార అనంతరం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఇరు గ్రామాల మధ్య ఉన్న పెద్ద మల్లారెడ్డి చెరువు తూమును నుండి యాసంగి వరి పంట కోసం నీటిని విడుదల చేసి రెండు గ్రామాల రైతులకు నీరు అందించి రైతుల్లో హర్షం నింపారు.వారు ఎన్నికల ముందు ప్రచారంలో చెప్పినట్టుగానే రైతు సమస్యలపై అహర్నిశలు పాటుపడతామని మేనిఫెస్టోతో ప్రజల్లోకి వచ్చారు. వచ్చిన కొన్ని గంటల్లోనే మాట నిలబెట్టుకున్నారు. ఇరు గ్రామాల సర్పంచుల కలయికతో రెండు





గ్రామాల వార్డు మెంబర్లు సెక్రటరీలు, ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. వీరు చేసిన గొప్ప పనిని మండలానికి ఆదర్శంగా కొణి ఆడుతున్నారు.

# రాజంపేటలో నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం









**రాజంపేట డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)**

రాజంపేట మండలంలో ఇటీవల ఎన్నికైన నూతన గ్రామపంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం ఘనంగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నెల 11న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల సమక్షంలో ప్రమాణం చేసి అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. మండల పరిధిలోని ప్రతి గ్రామంలో మండల ప్రత్యేక అధికారులు నూతన పాలకవర్గాలతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచులు లాంఛనంగా బాధ్యతలు స్వీకరించడంతో ఇప్పటివరకు కొనసాగిన ప్రత్యేక అధికారుల పాలనకు ముగింపు పలికినట్లైంది. రాజంపేట గ్రామ సర్పంచ్ గా దుబ్బని శ్రీకాంత్, ఉపసర్పంచ్ మీర్ ఇమ్రాన్ హాలీ, శివాయపల్లి గ్రామ సర్పంచిగా బక్కి సంధ్య, కుందుర్తి గ్రామ సర్పంచిగా గురుల బాబు, ఉప సర్పంచ్ బక్కి సౌజన్య,తలమడ్ల గ్రామ సర్పంచిగా లక్ష్మి, ఆరేపల్లి గ్రామ సర్పంచిగా రోజా, పెద్దలల్లి గ్రామ సర్పంచిగా కా%ూా%శెట్టి నరేష్, ఉపసర్పంచ్ మైలారం సౌందర్య, బసవన్నపల్లి గ్రామ సర్పంచిగా సంతోష్ రెడ్డి, ఆర్గొండ గ్రామ సర్పంచిగా విక్రాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ తుల రవి, అన్నారం గ్రామ సర్పంచిగా రవీందర్, ఉపసర్పంచ్ ధర్పల్లి సతీష్ రెడ్డి, కొండాపూర్ గ్రామ సర్పంచిగా కృష్ణ, గుండారం గ్రామ సర్పంచిగా శంకరవ్వ, గుడి తాండ గ్రామ సర్పంచిగా రామవత్ మీని, షేర్ శంకర్ తాండ గ్రామ సర్పంచిగా భద్రు, సిద్ధాపూర్ గ్రామ సర్పంచిగా చందర్, ఎల్లాపూర్ తాండ గ్రామ సర్పంచిగా రాజు, యెల్లారెడ్డి పల్లె గ్రామ సర్పంచిగా గోదావరి, ఎల్లాపూర్ తాండ గ్రామ సర్పంచిగా లలితతో పాటు ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ పార్టీలకంటే ప్రజా సమస్యలకే ప్రాధాన్యం ఇస్తూ, అభివృద్ధే లక్ష్యంగా పారదర్శక పాలన అందిస్తామని తెలిపారు. గ్రామాభివృద్ధికి అందరి సహకారంతో కొత్త పంథాలో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

## ఎస్సై బొజ్జ మహేష్

**ఎల్లారెడ్డి, డిసెంబర్ - 22(ప్రజా జ్యోతి)**

క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడాకారులు స్నేహపూర్వకంగా క్రీడల్లో పాల్గొనాలని ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్ తల్లి జ్ఞాపకార్థంతో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ హాజీపూర్ తాండ నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మహేష్ మాట్లాడారు. క్రీడల్లో గెలిచినా ఓడినా సమానమే అన్నారు. ఓటమి అనేది విజయానికి నాంది అన్నారు. ప్రతీ ఒక్కరూ స్నేహ బావాలను అలవర్చుకుంటూ క్రీడల్లో పాల్గొనాలన్నారు. సంతోష్ నాయక్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమాన్నరు. అనంతరం చివరి మ్యాచ్ లో హాజీపూర్ తాండ, కట్టాకింది తాండ మ్యాచ్ హోరహోరీగా సాగింది. ఈ మ్యాచ్ లో హాజీపూర్ తాండ విన్నర్ గా నిలవగా, రన్నర్ గా కట్టాకింది తాండ నిలిచింది. గెలుపొందిన జట్లకు ట్రోఫీ తో పాటు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ తాండ, అడవిలింగల్, లక్ష్మాపూర్, కొక్కొండ, తిమ్మాపూర్ సర్పంచులు రతన్, సంతోష్ కుమార్, నాయక మంజుల సాయిలు, సోని ప్రకాష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగేష్, కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సంఘం అధ్యక్షులు భాస్కర్, సర్దార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం






**రాజంపేట డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)**

రాజంపేట మండలంలో ఇటీవల ఎన్నికైన నూతన గ్రామపంచాయతీ పాలకవర్గాలు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశాయి. రాజంపేట మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్‌గా దుబ్బని శ్రీకాంత్, ఉప సర్పంచ్‌గా మీరు ఇమ్రాన్ హాలీతో పాటు వార్డు సభ్యులు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, తహసిల్దార్ జానకి నూతన పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన పాలకులను పూలదండలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన పాలకులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల్లో తమపై విశ్వాసం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అందరి సహకారంతో రాజంపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, కులాలకు అతీతంగా యువత, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాచారెడ్డి మండలంలో రెండు గ్రామాలలో వాయిదా పడ్డ గ్రామపంచాయతీల ప్రమాణ స్వీకారం

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 22. (ప్రజాజ్యోతి)**

మాచారెడ్డి మండలంలో వివిధ కారణాలతో రెండు గ్రామపంచాయతీలలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ ల ప్రమాణ స్వీకారాలు వాయిదా పడ్డట్లు మండల అభివృద్ధి అధికారి గోపి బాబు తెలిపారు. మాచారెడ్డి మండలంలోని సోమార్పేట్ గ్రామానికి మమతా సర్పంచిగా ఎన్నిక కాగా, సోమార్పేట్ తండా గగ్లోత్ సునీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ

**సదాశివనగర్ డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం పద్మాజివాడి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు లోకోటి మహతి జన్మదినాన్ని పురస్కరించుకొని వారి తాత బాపురావు, గ్రామ సర్పంచ్ లోకోటి సుబ్బారావు చేతుల మీదుగా విద్యార్థులకు వాటర్ బాటిల్స్,ప్రధానోపాధ్యాయుల సమక్షం లో పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమం లో కుటుంబ సభ్యులు రామారావు, దత్తు రావు, కృష్ణారావు ,కీర్తి మాలిని ,కృష్ణాకర్ రావుమరియుఉపాధ్యాయ బృందం,గ్రామ ఉపసర్పంచ్ శేఖర్ రెడ్డి ,వార్డు మెంబర్ లు పాల్గొనడం జరిగింది



# రామారెడ్డి నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం





రామారెడ్డి డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)

రామారెడ్డి మండల కేంద్రంలో ప్రభుత్వ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు, కొలువుదీరాలని ఆదేశాల మేరకు రామారెడ్డి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్ తో పాటు పాలకవర్గం సభ్యుల కు ఘనంగా ప్రమాణ స్వీకారం చేయించి, సన్మానించి, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీడీవో నాగేశ్వర్ గుప్త, అనంతరం గ్రామాన్ని ఉద్దేశించి అభివృద్ధి గురించి, పలువురు గ్రామ పెద్దలు మాట్లాడడం జరిగింది. తదుపరి

**సర్పంచ్ బండి ప్రవీణ్ మాట్లాడుతూ...!**

ప్రజా సేవ చేసే అవకాశం కల్పించిన మీ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ మీ అందరి ఆదరాభిమానాలు ఇలాగే ఎప్పటికీ ఉండాలని కోరుతూ భవిష్యత్తులో రామారెడ్డిని గొప్ప గ్రామంగా జిల్లాలోని కాకుండా రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచే విధంగా గ్రామాన్ని అభివృద్ధి దిశలో ఆత్మగౌరవంతో మీ అందరి ఆదరభిమానాలతో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుతూ ఎలాంటి బంధు ప్రీతికి తావు లేకుండా, ప్రతి ఒక్కరికి సమాన్యాయంగా పాటుపడతానని, కులమతాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం గ్రామ పెద్దలతో,



అదేవిధంగా గ్రామ పాలకవర్గంతో సమిష్టిగా సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సాధించి వాటిని తీర్చే దిశలో పూర్తి సహకారంతోపాటు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కృషితో మన గ్రామాన్ని మనమందరం సమిష్టితో అందరం కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందామని కోరారు. తదుపరి యువకులు గ్రామ పెద్దలు, ప్రజలు, వివిధ సంఘాల నాయకులు అందరూ సన్మానం కార్యక్రమాలు నిర్వహించి తదుపరి గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ హనుమాయల నవీన్, నూతన వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## దొంగలను పట్టుకున్న పోలీసులు



సదాశివనగర్ డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)

సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలోని ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం తాళం బద్దలుకొట్టి దొంగతనం జరిగిన విషయం తెలిసిందే. గ్రామస్తులు తెల్లవారుజామున గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సీసీటీవీ కెమెరాల ద్వారా విచారణ చేపట్టారు. సాంకేతిక ఆధారాల సహాయంతో అనుమానితులను తక్షణమే గుర్తించి పట్టుకోవడం జరిగింది.
వారి వద్ద నుండి దొంగతనానికి ఉపయోగించిన గడ్డపార, దొంగిలించిన గల్లా పెట్టే , ఆటో, అలాగే రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. దొంగతనానికి పాల్పడినవారు రాక్యం సాయిలు (గాంధారి వాసి) జూలపాల రాములు (ఎడపల్లి, నిజాంబాద్ జిల్లా వాసి)గా గుర్తించబడింది. వారిని జ్యూడిషల్ రిమాండ్కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు

## నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



బీబీపేట మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 22

బీబీపేట మండల కేంద్రంలో ఇటీవల ఎన్నికైన నూతన పంచాయతీ ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. పేట మండల కేంద్రంలో సర్పంచిగా ఎదుల్ల సాద్విక, ఉప సర్పంచ్ గా చందుపట్ల ప్రశాంత్ తో పాటు వార్డు సభ్యులు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రత్యేక అధికారిగా మండల అభివృద్ధి అధికారి పూర్ణచంద్రోదయ కుమార్ నూతన పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన పాలకులను, వివిధ కుల సంఘాల పెద్దలు, పుర ప్రముఖులు పూలదండలతో శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాత్విక మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ప్రజల సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారం సందర్భంగా తన సొంత భూమిని గ్రామ ప్రజలకు స్మశాన వాటికగా విరాళంగా ప్రకటించారు. అలాగే ఎన్నికల్లో తమపై విశ్వాసం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పెద్దల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. అనంతరం వార్డు సభ్యులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పాలకవర్గంతో అందరూ సహకరించాలని వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల పెద్దలు, పుర ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం





బీబీపేట్ మండల ప్రజా జ్యోతి డిసెంబర్ 22

బీబీపేట మండలంలో గల వివిధ గ్రామాల లో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు సోమవారం రోజున ప్రత్యేక అధికారుల సమక్షంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేసి అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. మండల పరిధిలోనీ వివిధ గ్రామాలలో మండల ప్రత్యేక అధికారులు నూతన పాలకవర్గాలతో ప్రమాణ స్వీకారం చేయించారు. బిబిపేట గ్రామ సర్పంచ్ గా ఎదుల్ల సాద్విక, ఉప సర్పంచ్ గా చందుపట్ల ప్రశాంత్, కోనాపూర్ సర్పంచిగా రాజేష్,తలారి ప్రవిత, శివార్ రామ్ రెడ్డి పల్లి సర్పంచిగా ధరణి, మల్కాపూర్ సర్పంచ్ గా రాజెల్లిపేట నాగరాజు, మట్ట శ్రీనివాస్, షేర్ బిబిపేట్ సర్పంచ్ గా గౌరీ దేవయ్య, యాడావరం సర్పంచిగా గొబ్బూరి సుధారాణి, మందాపూర్ సర్పంచ్ గా హరీష్, ఇస్సానగర్ సర్పంచిగా ధర్మగారి రాజా గౌడ్, ఉప్పరపల్లి సర్పంచిగా పుట్ట మమత తో పాటు ఉప సర్పంచ్ లు వార్డు నెంబర్లు ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పాలకులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం పార్టీలకతీతంగా పనిచేస్తామని గ్రామాల్లో ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాల అభివృద్ధికై అందరి సహాయ సహకారాలు ఉండాలని వారు కోరారు. మరియు ఎన్నికల్లో తమపై విశ్వాసం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పుర ప్రముఖులు గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొలువుదీరిన కొత్త పంచాయతీ పాలకవర్గం

సదాశివనగర్ డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)

సదాశివనగర్ మండలంలోని యాచారం, సజ్జనాయక్ తాండ గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గం ఘనంగా కొలువుదీరింది. ఈ సందర్భంగా గ్రామాల్లో సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లకు స్పెషల్ ఆఫీసర్లు ప్రమాణ స్వీకారం చేయించారు .

అనంతరం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. వారికి పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాలకవర్గం మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారుల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని నూతన పాలకవర్గం సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ పారదర్శక పాలన అందిస్తామని ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



## ఓపెన్ పది, ఇంటర్ పరీక్ష ఫీజు షెడ్యూలు

కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 22. (ప్రజాజ్యోతి)

ఈ విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ పది, ఇంటర్ లలో ప్రవేశాలు పొందిన వారు ఈనెల 25 వరకు పరీక్ష ఫీజు చెల్లించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాల్వంచ స్టడీ సెంటర్ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ సి,గంగా కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా గతంలో ఫెయిల్ అయిన వారు కూడా పరీక్ష ఫీజు చెల్లించి పరీక్షలు రాయవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు పాఠశాలకు వచ్చి లేదా సెల్ నంబర్ 9493859898 కు సంప్రదించాలని కోరారు...

# బట్టు తండా సర్పంచ్ బట్టు బికినీ ప్రమాణస్వీకారం

రామారెడ్డి డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండల కేంద్రంలోని బట్టు తండా గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం సోమవారం ఘనంగా కొలువుదీరింది. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో నూతన సర్పంచ్‌గా ఎన్నికైన బట్టు బికినీ, ఉపసర్పంచ్ రాతుల కిషోర్,8 మంది వార్డు సభ్యులను, గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా ప్రత్యేక అధికారిని సెక్రెటరీ ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది. వీరందరూ గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటామని, నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తామని ప్రమాణం చేశారు. అనంతరం సర్పంచ్ బట్టు బికినీ మాట్లాడుతూ, గ్రామస్తులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తాగునీరు, మురుగునీటి పారుదల మరియు సిసి రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.ఉప సర్పంచ్ రాతుల కిషోర్ మాట్లాడుతూ, వార్డు సభ్యుల సహకారంతో వార్డుల సమస్యలను పరిష్కరించి, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు మరియు పెద్ద



సంఖ్యలో తండా వాసులు పాల్గొన్నారు. కొత్త పాలకవర్గానికి గ్రామస్తులు మిఠాయిలు తినిపించి, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు.

# కొలువు దీరిన కొత్త పాలకవర్గాలు



-అట్టహాసంగా పంచాయతీల పాలకవర్గం ప్రమాణం

నాగిరెడ్డిపేట్,డిసెంబర్22(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట్ మండలంలోని 27 గ్రామపంచాయతీలలో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి.ఆయా గ్రామాల్లో ప్రమాణస్వీకారం కోసం నియమించిన ప్రత్యేక అధికారులు సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.మండల కేంద్రంలోని గోపాల్ పెట్ గ్రామ సర్పంచ్‌గా వంశీ కృష్ణ గౌడ్ తో పాటు,ఉప సర్పంచ్ గులాం హుస్సేన్,వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.ఈ ప్రమాణ స్వీకరణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం నూతన పాలకులను గ్రామస్థులు పూలదండలు




వేసి,శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం పార్టీల అతీతంగా పనిచేస్తామని, గ్రామ అభివృద్ధి కోసం గ్రామ పెద్దలతో పాలకవర్గంతో సమిష్టిగా సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సాధించి వాటిని తీర్చే దిశలో గ్రామాల్లో పారదర్శక పాలన, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఎన్నికల్లో తమపై విశ్వాసం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ,అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి,బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా,గ్రామస్థులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి నుంచి విజయం వరకు దుబ్బని శ్రీకాంత్ రాజకీయ ప్రయాణం

రాజంపేట డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)
రాజంపేట మండల కేంద్ర గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో యువ నాయకుడు దుబ్బని శ్రీకాంత్ ఘన విజయం సాధించారు. గత ఎన్నికల్లో ఇదే గ్రామంలో ఓటమి పాలైనప్పటికీ, ఆ తరువాత కూడా ప్రజల మధ్యే ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యంగా నిలిచి రాజకీయాల్లో నిలకడగా కొనసాగారు. ఫలితంగా ఈసారి అదే గ్రామంలో ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. తాను నమ్మిన బీఆర్ఎస్ పార్టీని వదలకుండా పదేళ్ల పాటు ప్రజలతో కలిసిమెలిసి పనిచేసిన ఫలితమే ఈ విజయం అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కేవలం 30 ఏళ్ల వయసులోనే సర్పంచ్‌గా ఎన్నికై, గ్రామాభివృద్ధిపై స్పష్టమైన దృక్పథంతో ముందుకు సాగుతానని శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. శ్రీకాంత్ విజయం నేపథ్యంలో గ్రామ యువత కేరింతలు కొడుతూ సంబరాలు నిర్వహించారు. గజమాలతో సత్కరించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. రాజంపేట రాజకీయాల్లో ఈ ఎన్నిక చరిత్రగా నిలిచిపోతుందని, మార్పు అంటే ఏమిటో నూతన పాలకవర్గం చేసి చూపుతుందని సర్పంచ్ ధీమా వ్యక్తం చేశారు. యువత, మహిళలు, పెద్దలు అందరి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని పేర్కొంటూ, తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## మండలంలో కొలువుదీరిన కొత్త పాలకవర్గాలు



ఎల్లారెడ్డి, డిసెంబర్- 22 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో నూతన పాలక మండలి కొలువుదిరింది సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో మండలంలోని అన్ని పంచాయతీలకు కొత్త పాలకవర్గాలు ఏర్పడి పాలనపై పట్టు సాధించాయి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలు సందడిగా మారాయి అధికారుల సమక్షంలో సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు దైవసాక్షిగా ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా స్థానిక పెద్దలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు గ్రామసభ నూతన పాలకవర్గ సభ్యులకు పూలమాలలు వేసి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధికి బాటలు వేయాలి

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ముఖ్య అతిథులు మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మౌలిక సదుపాయాల కల్పన పారిశుద్ధ్యం మరియు సాంకేతిక పథకాలను ప్రజలకు చేరవేయడంలో చురుకైన పాత్ర పోషించాలని కోరారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాలను ఎంపీడీవో తహెర బేగం ఎంపిఓ ప్రకాష్ పర్యవేక్షించారు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శి కార్యక్రమ ఏర్పాట్లను చూసుకున్నారు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని నూతన పాలకవర్గ లకు మద్దతు తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలదండవేసి ప్రమాణ స్వీకారానికి..

సదాశివనగర్ డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)
సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన పంచాయతీ వార్డు సభ్యులు కొత్తగొల్ల రమేష్, పబ్బ సంజీవ్, ఖాట్నుండీ ప్రణీత, గుడ్ల మహేందర్, చాకలి మహేష్ లు ప్రమాణ స్వీకారానికి ముందు గ్రామంలోని డా: బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అక్కడినుండి ర్యాలీగా బయలుదేరి గ్రామపంచాయతీలో ప్రమాణ స్వీకారం చేశారు. వారికి పూలదండలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో పనిచేస్తామని అన్నారు.

ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసి ఉత్తునూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని నూతన వార్డు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి డి సి చైర్మన్ గుడ్ల శ్రీకాంత్ రావు, విజయ డైరీ అధ్యక్షులు దొడ్ల రవి, మెడికల్ వెంకట్రావు, మానంజి శ్రీకాంత్ రావు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# కొలువు దీరిన కొత్త పాలకవర్గం






## నూతన సర్పంచ్ అటికేల కిషన్ యాదవ్

**రామారెడ్డి డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల పరిధిలో గొల్లపల్లి గ్రామ నూతన పంచాయితీ సర్పంచ్ గా అటికెల కిషన్ యాదవ్ ప్రమాణస్వీకారం కోసం నియమించిన ప్రత్యేక సెక్రెటరీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు సభ్యులచే ప్రమాణ స్వీకారం చేశారు.

అనంతరం నూతన పాలకులను గ్రామస్థులు పూలదండలు వేసి,శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం పార్టీల కు అతీతంగా పనిచేస్తామని, గ్రామ అభివృద్ధి కోసం గ్రామ పెద్దలతో పాలకవర్గంతో సమిష్టిగా సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సాధించి వాటిని తీర్చే దిశలో గ్రామాల్లో పారదర్శక పాలన, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల్లో తమపై విశ్వాసం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ,అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

## నేరల్ తాండా గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం





**గాంధారి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని నేరల్ తాండా గ్రామపంచాయతీలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్‌గా బస్సి రవీందర్, ఉపసర్పంచ్‌గా రాథోడ్ నెహ్రూ, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవులా నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శి అజయ్ అధ్యక్షతన నిర్వహించారు. గ్రామ గౌరవ పెద్దలు చందానాయక్, కమోది బాయి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ దశరథ్ నాయక్, మాజీ జాకోరా చైర్మన్ దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ భజన్ లాల్, మాజీ సర్పంచ్ ప్రకాష్, భగత్ నారాయణ, మంజ జవార్, చతుర్ సింగ్, మాజీ ఉపసర్పంచ్ బస్సి నర్సింగ్, గాజీ నాన్నక్ సేట్, కపూర్య రతిరం, సక్రం నాయక్, బిచ్య చంద్రు, నాన్నక్ సింగ్ కావేరి, అంగ్రెజీ తాన్ సింగ్, రాథోడ్ సుభాష్, బర్ధవాల్ భార్మల్, మంజ పెంట్య, బస్సి దేవిసింగ్, న్యాల్ సింగ్, రాథోడ్ జైరాం, మంజ మోతిలాల్, జైత్రం బంతిలాల్, డీలర్ నాన్నక్ సింగ్, ధారవాత్ ప్రకాష్, రాథోడ్ రామ్ మోహన్, మాలోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ జీపీ కారోబార్ పెంట్య, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ యువత పాల్గొని నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కన్నపూర్ సర్పంచ్‌గా గొల్ల మహేష్ ప్రమాణస్వీకారం

**రామారెడ్డి డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

రామరెడ్డి మండల కేంద్రంలోని కన్నపూర్ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం సోమవారం ఘనంగా కొలువుదీరింది. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో నూతన సర్పంచ్‌గా ఎన్నికైన గొల్ల మహేష్, ఉప సర్పంచ్‌గా యశ్వంత్ కుమార్ మరియు 8 మంది వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఎన్నికల అధికారి సమక్షంలో వీరందరూ గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటామని, నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తామని ప్రమాణం చేశారు. అనంతరం సర్పంచ్ గొల్ల మహేష్ మాట్లాడుతూ, గ్రామస్తులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామంని ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తాగునీరు,సిసి రోడ్ల నిర్మాణానికి, గ్రామానికి అన్ని విధాల అభివృద్ధి కి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ఉప సర్పంచ్ మాట్లాడుతూ, వార్డు సభ్యుల సహకారంతో వార్డుల సమస్యలను పరిష్కరించి, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ వాసులు పాల్గొన్నారు. కొత్త పాలకవర్గానికి గ్రామస్తులు మిఠాయిలు తినిపించి, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు.



## గ్రామాభివృద్దే తమ లక్ష్యం




**రామారెడ్డి డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేసి అందరి మన్ననలు పొందడమే తమ లక్ష్యమని గ్రామ ప్రథమ పౌరుడిగా ఎన్నుకున్న గ్రామ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపిన స్కూల్ తండా నూతన సర్పంచ్ సలవత్ బుచ్చిరెడ్డి, సోమవారం తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారం గ్రామ సెక్రెటరీ నూతన పాలకవర్గానికి ఘనంగా ప్రమాణం స్వీకారం నిర్వహించి సన్మాన కార్యక్రమాన్ని చేయడం జరిగింది. బుచ్చిరెడ్డి మాట్లాడుతూ తన జీవితం ప్రజాసేవకు అంకితం చేస్తానని ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్న దగ్గరుండి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ తండా ప్రజానీకం అంతా పాల్గొనడం జరిగింది.

## పిస్కిల్ గుట్ట తాండా గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



**గాంధారి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని పిస్కిల్ గుట్ట తాండ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్‌గా బాదవత్ రేనబాయి%-%రాములు ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే ఉపసర్పంచ్‌గా రాందాస్, వార్డు సభ్యులుగా బాదవత్ ప్రకాష్, బాదవత్ కోమణి, అంగోత్ బూలి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మోతిలాల్ నాయక్, రవీందర్ కార్భురి, చత్రు, నారాయణ, రత్య, దుండ, అంబర్యా, గోవింద్, దేవిసింగ్, బలరాం, దూప్య, బాల్య, మనసింగ్, మాజీ ఉపసర్పంచ్ సురేందర్, మోతిలాల్, భవసింగ్, మోహన్, రాములు, కిమ్య, రాము, లాలియ, లచ్చిరాం, పరుశురాం, దశరథ్, రాజు, సురేష్, హరిలాల్, సత్యం, శ్రీను, రమేష్, మహేందర్ తదితర తాండ నాయకులు, యువకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతనంగా ఎన్నికయినా సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం

**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఎన్నికైన గ్రామ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ సర్పంచ్‌గా చిందం మల్లేష్, ఉప సర్పంచ్‌గా సిద్ధం స్వామి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ పంచాయతీ సెక్రటరీ కల్పన స్థానిక పాఠశాల హెచ్.ఎం రామకృష్ణ నూతన పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ముందుగా సర్పంచ్‌గా చిందం మల్లేష్ చేత, అనంతరం ఉప సర్పంచ్ సిద్ధం స్వామి మరియు 9మంది మనవ్వా అజిస్ మోహన్ రావు సంతోష్ లక్మి బాలమని సాయవ్వ నవీన్ ప్రణీత్ వార్డు సభ్యులచేత వారు ప్రమాణం చేయించారు.

గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, ప్రజలకు అందుబాటులో ఉంటామని సర్పంచ్ చిందం మల్లేష్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువత, వివిధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఉప్లూర్ గ్రామాభివృద్ధి ప్రజా సంక్షేమం కై కృషి



నూతన సర్పంచ్ ఏనుగందుల శైలేందర్.



**కమ్మర్ పల్లి డిసెంబర్ 22,ప్రజా జ్యోతి.**

కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో పంచాయితీ పాలకవర్గం ఘనంగా పదవి ప్రమాణ స్వీకారం చేశారు, ఈ సందర్భంగా ఎన్నికైన సర్పంచ్ ఏనుగందుల శైలేందర్, ఉపసర్పంచ్ తక్కురి శేఖర్,మరియు వార్డ్ సభ్యులందరు గ్రామంలో పాదయాత్ర గా ర్యాలీగా గ్రామపంచాయతీ వచ్చి గ్రామ ప్రత్యేక అధికారి ఆర్ ఐ శరత్ చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు, అనంతర గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబెద్కర్ ,తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సభ ప్రాంగణానికి పాలకవర్గం ప్రజలు అందరూ ర్యాలీ గా వచ్చారు , సబ ప్రాంగణంలో ముందుగా తెలంగాణ జాతీయ గీతం అలపించి సభ కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మనలా మోహన్ రెడ్డి విచ్చేసి ,కొత్తగా పదవీ బాధ్యతలు చేపట్టిన నూతన పంచాయితీ పాలక వర్గనికి హార్థిక శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు ఉప్లూర్ గ్రామానికి అభివృద్ధి కావాల్సిన నిధులు మంజూరు విషయంలో నావంతు గా పూర్తి స్థాయిలో సహకారం అందించి అభివృద్ధి లో భాగం అవుతామని తెలిపారు, అనంతరం నూతన గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో నన్ను ఆశీర్వదించి నన్ను ఎన్నికల్లో గెలిపించినందుకు గ్రామ ప్రజలందరికీ పాదాభివందనలు చేస్తున్న అని తెలిపారు అలాగే ఎన్నికలు వస్తాయి పోతాయి ఎవరో ఒకరు గెలుస్తారు గెలుపు ఓటములు సహజం ,ఒడిపోయాం అని బాధపడవాల్సిన అవసరం లేదు ,గెలిచామని గర్వము ఉండాల్సిన పని లెదు,

## జాతీయ గణిత దినోత్సవం



**ధర్పల్లి: డిసెంబర్/ 22 (ప్రజా జ్యోతి)**

ధర్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నాడు గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని జరిపారు దీనిలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ జ్యోతి విద్యార్థులకు గణిత శాస్త్ర ప్రాధాన్యతను వివరించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ జ్యోతి, డాక్టర్ జి శ్రీనివాస్ రెడ్డి, జి నిహారిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం.

. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని గ్రామస్తుల సూచన.



**రెంజల్ డిసెంబర్ 22(ప్రజాజ్యోతి):**

రెంజల్ మండలం లోని సాటాపూర్ గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డ్ మెంబార్లు పదవి బాధ్యతలను చేపట్టారు. అనంతరం సర్పంచ్ సుహాసిని నితిన్ మాట్లాడుతూ గ్రామానికి తమ వంతు కృషి ఎల్లవేళలా చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు అసౌకర్యం కలగకుండా నిత్యం అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలను నేరుగా వారికి చేర్చడమే తమ ధ్యేయంగా పథకాలను అమలు పరిచేలా చూస్తామని తెలిపారు. గ్రామాలలో వార్డు మెంబెర్స్ వార్డుల వారీగా సమస్యలను సర్పంచ్ల దృష్టికి తీసుకురావాలని గ్రామ సర్పంచ్ సుహాసిని నితిన్ అన్నారు. అదేవిధంగా ఉప సర్పంచ్ ఏకార్ పాషా మాట్లాడుతూ తన వంతు కృషి గ్రామ ప్రజలకు అందిస్తానని అన్నారు.అలాగే గ్రామ వార్డు మెంబర్లు గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని సర్పంచ్ ద్వారా తీర్చుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం (బి)లో సర్పంచ్ ప్రమాణ స్వీకార మహోత్సవం ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 22 (ప్రజా జ్యోతి)**

డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం (బి) గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గొట్టిపాటి వాసుబాబు, ఉప సర్పంచ్ సల్మాన్‌తో పాటు 12 మంది వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన పాలకవర్గ సభ్యులను ఆయన శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ధర్మారం (బి) గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 1079 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించిందని పేర్కొన్నారు. మహిళలు, యువత, విద్యావంతులు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనపై నమ్మకం ఉంచి ఈ విజయాన్ని అందించారని తెలిపారు.రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం చర్యలు



చేపడుతోందన్నారు. అలాగే మహిళల అభివృద్ధి కోసం పావుల వడ్డీపై రుణాలు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తోందని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ రామకృష్ణ, నూతన పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## తిరుమన్ పల్లి గ్రామ సర్పంచ్ గా చింతల కిషన్ స్వీకారం

**ఇందల్వాయి, డిసెంబర్ 22,( ప్రజా జ్యోతి న్యూస్ ):**

మండల కేంద్రంలోని తిరుమన్ పల్లి గ్రామ నూతన సర్పంచిగా చింతల కిషన్, ఉప సర్పంచ్ జరుగు రవి పాలకవర్గ సభ్యులు సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ ప్రజలు, నాయకులు, యువకులు, అధికారుల, సమక్షంలో ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మురికి కాల్వ పారిశుద్ధ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలు సహకరించాలని వారు కోరారు. ప్రజలు తమపై నమ్మకం కల్పించి భారీ మెజార్టీతో గెలిపించినందుకు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకొని ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## తూంపల్లిలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 22 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలోని తూంపల్లి గ్రామంలో సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జింక రాజేందర్, ఉప సర్పంచ్ అయినాల శ్రీకాంత్‌తో పాటు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి అధికారికంగా తమ పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీపతి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ జింక రాజేందర్ భారత రాజ్యాంగం పట్ల నిజమైన నమ్మకం, విధేయత కలిగి ఉండి, తనకు అప్పగించిన పదవిని నిబద్ధతతో, సత్యనిష్టతో నిర్వహిస్తానని భగవంతుని పేరుతో ప్రమాణం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తానని స్పష్టం చేశారు.

ముఖ్యంగా నూతన కాలనీలో అధిక వర్షాల సమయంలో ఇండ్లలోకి నీరు ప్రవేశించే సమస్యను ప్రథమ ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరిస్తానని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి భవిష్యత్తులో ఇండ్లలోకి నీరు రాకుండా చర్యలు చేపడతానన్నారు. అలాగే గ్రామంలో వీధి దీపాలు, రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతుల సమస్యలు తలెత్తకుండా చూసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొన్ని ఇండ్లలో తాగునీటి సమస్య ఉంది దానిని ఇంటింటికి తాగునీరు అందే విధంగా చేస్తానని అన్నారు.అదేవిధంగా గ్రామంలో శివాజీ విగ్రహాన్ని వచ్చే సంవత్సరం చివరి



నాటికి ప్రతిష్ఠిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. తూంపల్లి పంచాయతీ పాలకవర్గం యువతరంతో నిండి ఉందని, గ్రామాన్ని జిల్లాలోనే గుర్తింపు తెచ్చే విధంగా అభివృద్ధి చేసి తీర్చిదిద్దుతామని సర్పంచ్ జింక రాజేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీపతి, పంచాయతీ కార్యదర్శి కనగందుల శ్రీకాంత్, కారోబార్, బీడీసీ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారనికి డిసిసి ప్రధాన కార్యదర్శి ఫిల్మ భాస్కర్ రెడ్డి





**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 22 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామంలో సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నీరటి మానస శ్రీధర్, ఉప సర్పంచ్ రాజేశ్వర్ గౌడ్‌తో పాటు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రెటరీ ప్రశాంత్ ఏపీవో రాజశేఖర్ ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించి, అనంతరం నూతన పాలకవర్గం అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టింది.

ఈ సందర్భంగా సర్పంచ్ నీరటి మానస శ్రీధర్ భారత రాజ్యాంగం పట్ల నిజమైన నమ్మకం, విధేయత కలిగి ఉండి, తనకు అప్పగించిన పదవిని నిబద్ధతతో, పారదర్శకంగా నిర్వహిస్తానని భగవంతుని సాక్షిగా ప్రమాణం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, కొండాపూర్ గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామంలో ఏ చిన్న సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలు, రోడ్ల మరమ్మత్తులు, త్రాగునీటి సరఫరా, సాగునీటి వసతులు, వీధి దీపాల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని సకాలంలో పరిష్కరిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.

అలాగే గ్రామంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, ఎక్కడా మురుగు నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటానన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజల



భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, అందరూ కలిసి పనిచేస్తే కొండాపూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. ప్రతి అభివృద్ధి పనిలో పారదర్శకత, నాణ్యత ఉండేలా చూస్తానని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, కిషోర్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు నల్ల బుచ్చన్న, గౌసుద్దీన్, ఆకుల రమేష్‌తో పాటు వి డి సి కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోర్గం సర్పంచ్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో గ్రంథాలయ చైర్మన్.

**రెంజల్, డిసెంబర్, 22 (ప్రజా జ్యోతి):**

రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జ్యోతి కార్తీక్ తో పాటు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన పాలకవర్గ సభ్యులను ఆయన శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. మహిళలు, యువత, విద్యావంతులు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనపై నమ్మకం ఉంచి ఈ విజయాన్ని అందించారని తెలిపారు.

రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం చర్యలు చేపడుతోందన్నారు. అలాగే మహిళల అభివృద్ధి కోసం పావుల వడ్డీపై రుణాలు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తోందని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలోస్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి రాణి, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు నూతన పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ ఎన్నికను ఉపసంహరించుకోవాలని వార్డు సభ్యుల డిమాండ్

**ఇందల్వాయి, డిసెంబర్ 22,( ప్రజా జ్యోతి న్యూస్ ):**

మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామపంచాయతీ లో జరిగిన నూతన పాలకవర్గం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకారం లో భాగంగా 9మంది వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం నుండి బహిష్కరించారు. ఉప సర్పంచ్ ఎన్నిక సందర్భంగా వార్డు సభ్యులను భయభ్రాంతులకు గురిచేశారని ఉప సర్పంచ్ ఎన్నికను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలను భ్రయభానుతులకు గురిచేసి రవి అనే వ్యక్తి ఉపసర్పంచిగా బాధ్యతలను చేపట్టారని వారిపై కఠిన చర్యలు తీసుకొని తమ అనుమతి లేనిదే ఉపసర్పంచిగా బాధ్యతలు చేపట్టి ప్రమాణ స్వీకారం చేసినా ఉప సర్పంచ్ ఎన్నికను రద్దు చేయాలంటూ తొమ్మిది మంది వార్డు సభ్యులు గ్రామపంచాయతీ ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఉప సర్పంచ్ పదవి రద్దు చేసి మళ్లీ ఎన్నికను నిర్వహించాలని వార్డు సభ్యులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి శ్రీనివాస్. మేకల క్రాంతి. జమున. స్వరూప. వెన్నెల. గౌతమి. రాధా. రాణి. స్వాతి. ఎర్రోళ్ల గంగమణి గ్రామ పెద్దలు పాల్గొన్నారు



# అవినీతి నిర్మూలనే మా ఎజెండా

## ధర్పల్లి సర్పంచ్ చెలిమేళ శ్రీనివాస్




**ధర్పల్లి: డిసెంబర్/ 22 (ప్రజా జ్యోతి)**

దర్పల్లి గ్రామ పంచాయతీ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన నూతన కార్యవర్గం ఈరోజు ప్రమాణస్వీకారం స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఏర్పాటు చేయడం జరిగింది ముందుగా శాల్వా పూలమాలతో సన్మానించి వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు

ధర్పల్లి సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ మాట్లాడుతూ నేను మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చాను అన్ని బాధలు ఎలా సాల్వ్ చేయాలో తెలిసిన వ్యక్తిని కాబట్టి ఏ సమస్యలున్న సరాసరి గ్రామపంచాయతీ వచ్చి ఫిర్యాదు చేయండి నేను వాటిని పరిష్కరిస్తాను కానీ సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే సమస్యలు పరిష్కారం కావు కాబట్టి మీ కొరకు ఎప్పుడు మన గ్రామపంచాయతీ తలుపులు తెరిచి ఉంటాయని తెలియజే స్తున్నామన్నారు

ఈ కార్యక్రమం ధర్పల్లిలో పండుగ వాతావరణం తలపించింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు చెలిమెల నరసయ్య, పుప్పాల సుభాష్, సొసైటీ మాజీ చైర్మన్ చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# పార్టీ తాండ గ్రామపంచాయతీ బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ మేన

-అభినందించిన గ్రామాల ప్రజలు

-గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని గ్రామస్తుల సూచన



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్ ) డిసెంబర్. 22**

ఇందల్వాయి మండల కేంద్రంలోని పార్టీ తాండ గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్,,వార్డ్ మెంబార్లు పదవి బాధ్యతను చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ వంతు కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు అసౌకర్యం కలగకుండా నిత్యం అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలను నేరుగా వారికి చేర్చడమే తమ ధ్యేయంగా పథకాలను అమ్మలు వర్చేల చూస్తామని తెలిపారు. గ్రామాలలో వార్డుల వారీగా సమస్యలను సర్పంచ్ల దృష్టికి తీసుకు వచ్చి సమస్య పరిష్కారానికి కృషిచేసి చేస్తానని గ్రామ సర్పంచ్ మేన గంగాధర్ అన్నారు అదేవిధంగా ఉప సర్పంచ్ మైపాల్ నా వంతు కృషి గ్రామ ప్రజలకు అందిస్తానని అన్నారు అలాగే గ్రామ వార్డు మెంబర్లు గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని మా సర్పంచ్ ద్వారా తీర్చుకుంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు సర్వర్ నాయక్ మేఘా నాయక్ మోజి నాయక్ కిషన్ నాయక్ జైపాల్ నాయక్ మైపాల్ నాయక్ యూత్ పిల్లలు పెద్దలు పాల్గొన్నారు



# గౌరారం గ్రామపంచాయతీ బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ గజ్జల హేమలత గోపి

... అభినందించిన గ్రామాల ప్రజలు

...గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని గ్రామస్తుల సూచన







**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్ ) డిసెంబర్. 22**

ఇందల్వాయి మండల కేంద్రంలోని గౌరారం గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్,,వార్డ్ మెంబార్లు పదవి బాధ్యతను చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ వంతు కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు అసౌకర్యం కలగకుండా నిత్యం అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలను నేరుగా వారికి చేర్చడమే తమ ధ్యేయంగా పథకాలను అమ్మలు వర్చేల చూస్తామని తెలిపారు. గ్రామాలలో వార్డుల వారీగా సమస్యలను సర్పంచ్ల దృష్టికి తీసుకు వచ్చి సమస్య పరిష్కారానికి కృషిచేసి చేస్తానని గ్రామ సర్పంచ్ హేమలత గోపి.అన్నారు అదేవిధంగా ఉప సర్పంచ్ అంకితనా వంతు కృషి గ్రామ ప్రజలకు అందిస్తానని అన్నారు అలాగే గ్రామ వార్డు మెంబర్లు గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని మా సర్పంచ్ ద్వారా తీర్చుకుంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ వీడీసీ ఎఫ్ ఆర్ ఓ ఎంపీడీవో పంచాయతీ సెక్రెటరీ కారోబార్ గ్రామ పెద్దలు గ్రామ నాయకులు పాల్గొన్నారు

# ఏకగ్రీవమైన గుడి తండా పాలకవర్గం ప్రమాణ స్వీకారం




**ధర్పల్లి :డిసెంబర్/ 22 ( ప్రజా జ్యోతి)**


ధర్పల్లి మండల్ గుడి తండా గ్రామంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ ప్రమాణ స్వీకారం స్పెషలాఫీసర్ చేతుల మీదుగా జరిగింది

ముందుగా సర్పంచ్ మాలావత్ సరస్వతి రమేష్, ఉపసర్పంచ్ సభావాత్ మోహన్ నాయక్, మిగతా ఏడు వార్డ్ మెంబర్లు గా ప్రమాణ స్వీకారం చేశారు ఇందులో మొదటగా నేను మాలావత్ సరస్వతి అంటూ మొదలుపెట్టి సభ్యులందరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికైన కార్యవర్గంకు మాజీ సర్పంచ్ లింబయ నాయక్ సన్మానం చేశారు తండా పెద్దలు కారోబార్ అందరూ ఒకరికొకరు స్వీట్ తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ మేమందరం ఒకటిగా ఉండి వార్డ్ మెంబర్లతో సహా అందరిని యూనానిమస్ చేసుకోవడం జరిగింది దీనికి నేను గుడి తండా వాసులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లిమ్యా నాయక్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు

# రామానుజన్ స్పూర్తితో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలి




## మండల విద్యాధికారి పి. రాములు

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 22 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాలలో సోమవారం భారత మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి పి. రాములు, గౌరవ





అతిథిగా సిరికొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ గౌడ్ హాజరయ్యారు.

ముందుగా ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్యతో కలిసి రామానుజన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన గణిత ప్రదర్శనను సందర్శించి విద్యార్థులు రూపొందించిన గణిత నమూనాలు, చార్టులు, ప్రాజెక్టులు, రంగోలీలను పరిశీలించి అభినందించారు.

ఈ సందర్భంగా ఎంఈవో పి. రాములు మాట్లాడుతూ గణితంపై భయాన్ని విడిచి ఆసక్తి పెంచుకోవాలని, ఆధునిక శాస్త్రీయ ఆవిష్కరణలకు గణితమే పునాదని అన్నారు. రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.

ప్రధానోపాధ్యాయులు సతీష్ గౌడ్ మాట్లాడుతూ గణితం నిత్యజీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. గణిత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందల్వాయి గ్రామ సర్పంచ్ గా లోకాని గంగమణి ప్రమాణ స్వీకారం



**ఇందల్వాయి, డిసెంబర్ 22,( ప్రజా జ్యోతి న్యూస్ ):**

మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామ నూతన సర్పంచ్ గా లోకాని గంగామణి, గంగారాం, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, పాలకవర్గ సభ్యులు సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ ప్రజలు, నాయకులు, యువకులు, అధికారుల, సమక్షంలో ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మురికి కాల్వ పారిశుద్ధ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలు సహకరించాలని వారు కోరారు. ప్రజలు తమపై నమ్మకం కల్పించి భారీ మెజార్టీతో గెలిపించినందుకు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకొని ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వర్జిన్ తండా సహా పలు గ్రామాల్లో సర్పంచ్, ఉప సర్పంచ్‌ల ప్రమాణ స్వీకార మహోత్సవాలు



హాజరైన డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి



**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 22 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలంలోని వర్జిన్ తండా, ధూప్య నాయక్ తండా, కొండాపూర్, తూంపల్లి, మెట్టుమర్రి తండా, గోప్య తండా, గాడ్కోల్ గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ప్రతి గ్రామంలో నూతన పాలకవర్గ సభ్యులకు శాలువాలు కప్పి వెల్మ భాస్కర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికైన సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా చేసుకొని పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తోందని, గ్రామస్థాయిలో అభివృద్ధి మరింత వేగంగా జరిగేలా నూతన పాలకవర్గాలు కృషి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తోందని, ముఖ్యంగా రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామపంచాయతీలు ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని, త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. గ్రామాల్లో ఐక్యతతో పనిచేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, నూతన పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పీవీ రావు 20వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు





**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 22 (ప్రజా జ్యోతి)**
మాన్యశ్రీ స్వర్గీయ పీవీ రావు గారి 20వ వర్ధంతి సందర్భంగా మాల మహానాడు నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఫూలంఘ్ చౌరస్తాలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్‌కుమార్ అధ్యక్షత వహించగా, పీవీ రావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గైని గంగారాం హాజరై మాట్లాడారు. పీవీ రావు గారు దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాటం చేసిన మహానాయకుడని కొనియాడారు. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ చేసి ఏ, బి, సి, డి గ్రూపులుగా విభజించిన సమయంలో స్వర్గీయ పీవీ రావు సుప్రీంకోర్టును ఆశ్రయించి ఎస్సీ వర్గీకరణ చెల్లదని తీర్పు వచ్చేలా పోరాడారని తెలిపారు. ఆ తీర్పు ద్వారా ఏబిసిడి వర్గీకరణ రద్దు కావడంతో మాలల అభ్యున్నతికి పీవీ రావు కీలకంగా తోడ్పడ్డారని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎస్సీ వర్గీకరణ పేరుతో గ్రూప్%-%1, 2, 3, 4గా విభజన జరిగితే మాలలకు రోస్టర్ పాయింట్ల ద్వారా ఎంత అన్యాయం జరుగుతుందో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి కారణంగానే ఈ వర్గీకరణకు దారితీసిందని ఆరోపించారు. పార్లమెంట్‌లో రెండు బై మూడు మెజారిటీతో బిల్లు ప్రవేశపెట్టి మాత్రమే ఎస్సీ వర్గీకరణ చేయాల్సి ఉండగా, అడ్డదారుల్లో ఈ ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహించిందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో మాలలు కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని గైని గంగారాం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి సఖి ప్రభంజన్ జిల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంకరి విజయ, జిల్లా యువ నాయకులు మగ్గిడి దేవరాజ్, గైని విద్యాసాగర్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందుర్తి గ్రామ ఉపసర్పంచ్‌గా చింతపూల అనిల్ కుమార్ ప్రమాణస్వీకారం

**బోధన్ డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)**
నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చే లెక్చరర్‌గా గుర్తింపు పొందిన చింతపూల అనిల్ కుమార్ ఇందుర్తి గ్రామ ఉపసర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. గ్రామంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలపై శిక్షణ ఇచ్చి, వారికి ఉపాధి కల్పించే దిశగా కృషి చేస్తానని అన్నారు. యువతరం తప్పుదారి పట్టకుండా సరైన మార్గంలో నడిపించే బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని పేర్కొన్నారు. ఇప్పటివరకు వేలాది మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు పొందేలా చేసిన అనుభవం తనకు ఉందని చెప్పారు. అదే అనుభవంతో గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తానని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే ప్రతి సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు. నన్ను ఆదరించి, నాపై నమ్మకంతో అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా పాలకవర్గం సహకారంతో పనిచేసి, గ్రామ ప్రజలందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానని చింతపూల అనిల్ కుమార్ హామీ ఇచ్చారు.



## అంబేద్కర్ నగర్ గ్రామ సర్పంచ్ గా మాధవ్ ప్రమాణ స్వీకారం.



**రెంజల్, డిసెంబర్ 22,( ప్రజా జ్యోతి న్యూస్ ):**
రెంజల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ గ్రామ నూతన సర్పంచిగా మాధవ్ కిషన్‌అంబేద్కర్ నగర్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ ప్రజలు, నాయకులు, యువకులు, అధికారుల, సమక్షంలో ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మురికి కాల్వ పారిశుద్ధ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలు సహకరించాలని వారు కోరారు. ప్రజలు తమపై నమ్మకం కల్పించి భారీ మెజార్టీతో గెలిపించినందుకు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకొని ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీల్, స్పెషల్ ఆఫీసర్ సాయిలు గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా.

### సర్పంచ్ రొయ్యల లాస్య నరేష్





**జక్రాన్ పల్లి , డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి )**
జక్రాన్ పల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం సోమవారం కొలువు తీరింది గ్రామ సర్పంచ్ గా రొయ్యల లాస్య నరేష్ గ్రామస్తుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ రొయ్యల లాస్య మాట్లాడుతూ గ్రామస్తులు తనపై నమ్మకంతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు గ్రామ అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉంటానని , ప్రభుత్వం అందించే పథకాలు సంక్షేమ ఫలాలను అన్ని వర్గాల ప్రజలకు అందేలా నిరంతరం కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గట్టు వినోద్ , వార్డు సభ్యులు , దినేష్ , శేఖర్ , శ్రీధర్ , గంగుబాయి , ముత్తన్న , రవి , అభిజ్ఞ , విశాల్ , కవిత , ఏ ఈ ఓ భాస్కర్ నాయక్ , పంచాయతీ సెక్రటరీ దివ్య , కరోబర్ మోహన్ , ఫీల్డ్ అసిస్టెంట్ గంగా నరసయ్య గ్రామ కమిటీ సభ్యులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొలువుదీరిన కొత్త పాలకవర్గాలు... మారేన గ్రామాల రూపురేఖలు ?

**బోధన్ డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)**
నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలోని గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం కొలువుదీరిన కొత్త పాలకవర్గాలు ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ప్రజలు ఆశిస్తున్నారు. ఎన్నికల్లో గెలుపొందిన పాలకవర్గాలు బాధ్యతలు స్వీకరించడంతో ఆయా గ్రామాలలో అభివృద్ధిపై కొత్త ఆశలు నెలకొన్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు వంటి సమస్యలను ప్రథమ ప్రాధాన్యతగా తీసుకొని పనిచేయాలని స్థానికులు కోరుతున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి, పారదర్శక పాలన అందించాల్సిన బాధ్యత కొత్త పాలకవర్గాలపై ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, పార్టీ భేదాలు పక్కనబెట్టి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని, ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ, గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని వారు హామీ ఇచ్చారు. మొత్తానికి, కొత్త పాలకవర్గాల పాలన ప్రజలకు ఎంతవరకు మేలు చేస్తుందో రాబోయే రోజుల్లో తేలనుంది.